న్యూజెర్సీ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ



# హోంకమింగ్

కె.ఆర్.కె.మోహన్

"ఎక్కడనుంచండీ ఉత్తరం? అమెరికానుంచేనా?" అని అడిగింది శ్రీలక్ష్మి భర్తచేతిలోని ఎయిర్ మెయిల్ కవర్ చూస్తూ.

"అవును మీ అన్నయ్య రాశాడు. మీ అన్నయ్యా, వదినా, వాసూ ముగ్గురూ వస్తున్నారట. నెలరోజులు సెలవు పెట్టాడట. ఇండియాలోని బంధువులని అందర్నీ చూసి తిరిగి అమెరికా వెళ్ళిపోతారట" అన్నాడు రాజారావు.

"అయితే ఇక్కడెన్నాళ్ళు ఉంటారు!"

"నాలుగైదురోజులు మించి ఉండలేం అని రాశాడు"

"ఊ... రాకరాక వస్తే మరీ నాలుగు రోజులా



26-4-96 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

# ఆహారంగా ఎలుక మాంసం

ప్రపంచ ప్రజల ఆకలి తీర్చే మరో మార్గం దక్షిణాఫ్రికాలో కనిపించింది. తక్కువ ఖర్చుతో రుచికరమైన మాంసాహారాన్ని దక్షిణాఫ్రికాలో కనుగొన్నారు. ఈ మాంసానికి ''ఇవాండో'' అని పేరు పెట్టారు. గొడ్డుమాంసం, మేకమాంసం కంటే కూడా ''ఇవాండో'' చాలా రుచిగా వుందని ఆ దేశ జనాభాలో నాలుగున్నర శాతం మంది అభిప్రాయపడుతున్నారు.




అయితే ఈ మాంసాహారం జనంలోకి తీసుకువెళ్ళాలంటే ఒక పెద్ద చిక్కు వుంది. 'ఇవాండో' అనే మాంసం చెరకు చేలలో తిరుగాడే ఒక రకమైన ఎలుకది కావడంతో ప్రజలు ఎంత రుచిగా వున్నా దానిని విస్తృతంగా వాడటానికి వెనుకంజ వేస్తున్నారు.

- వర్మ

ఉండడం. రానీండి, వచ్చాక గట్టిగా అడుగుతాను."

"నీలాగే మిగిలిన వాళ్ళు కూడా అనుకుంటారుగా. మరి అందర్నీ చూడొద్దా. అదిసరేకాని వాసు కూడా వస్తున్నాడట. ఇంతవరకు మనం వాడిని చూడనేలేదు. ఫోటోల్లో చూడడమేకాని."

"అవును. వాడు పుట్టిందీ, పెరిగిందీ అంతా అమెరికాలోనే. క్రిందటిసారి వాళ్ళు వచ్చినపుడు వాడికేవో పరీక్షలు ఉన్నాయని తీసుకురాలేదు. అసలు వాడికి తెలుగైనా వచ్చో రాదో."

"అక్షరాలు రాకపోవచ్చుకాని మాట్లాడుతాడులెండి. ఎంతైనా ఇంట్లో మాట్లాడేది తెలుగేగా."

"ఇంట్లో మాట్లాడేది ఎంతలే. అమెరికాలో అంతా మెకానికల్ లైఫ్. అంతా ఉరుకులు పరుగులు గట్టిగా నలుగురూ కూర్చుని మాట్లాడుకోడం కూడా ఉండదు."

"వీకెండ్స్ ఉంటాయిగా. కనీసం ఆ రోజైనా అందరూ కలిసి సరదాగా గడుపుతారుగా. అందుకే కాస్తోకూస్తో రాకపోదు."

"ఆ... ఆ... ఇంగ్లీషులో సుమారు ఆరు వందల మాటలతో బేసిక్ ఇంగ్లీషు అని ఉంది. ఆమాత్రం నేర్చుకుంటే నిత్య వ్యవహారాలకి సరిపోయే ఇంగ్లీషు వస్తుంది. అలాగే వీడికి బేసిక్‌లో మరీ బేసిక్ తెలుగు వచ్చి ఉంటుంది. ఏవో చిలక పలుకులు నాలుగు పలుకుతాడు. ఆ ముచ్చట చూద్దాంగా."

"అదిసరేకాని ఇంతకీ వాళ్ళు ఎప్పుడు వస్తున్నారు?"

"ఈ నెలాఖరుకి."

"నెలాఖరుకా! వచ్చే ఫస్టేగా ఉగాది... అయితే ఉగాదికి వాళ్ళు ఇక్కడే ఉంటారన్నమాట. పోన్లెండి చాలాకాలానికి అందరం కలిసి పండగ సరదాగా గడుపుకోవచ్చు."

"ఏమిటమ్మా సరదా అంటున్నావు? నాన్నగారు ఏమైనా పిక్నిక్ ప్రోగ్రాం పెట్టారా?" అని అడిగింది అప్పుడే కాలేజీనుంచి వచ్చిన వసంత.

"అమెరికానుంచి నీ మామయ్య. అత్తయ్య, బావ వాసు వస్తున్నారమ్మా. ఇప్పుడే ఉత్తరం వచ్చింది. ఈనెలాఖరుకి వస్తున్నారట. ఫస్టునే ఉగాది కాబట్టి అందరం కలిసి సరదాగా పండుగ చేసుకోవచ్చునంటున్నాము."

"వెరీగుడ్... వాసుకూడా వస్తున్నాడా... అయితే అమెరికా బావని ఓ ఆట ఆడించవలసిందే"

"పిచ్చివేషాలు వేయకు. వాడు మొదటిసారిగా ఇండియాకి వస్తున్నాడు. అసలే ఉగాది ఏప్రిల్ ఫస్టున వస్తోంది. నువ్వు మరీ చిలిపి వేషాలువేసి మొరటుగా ఏప్రిల్‌ఫూల్ చేశావంటే అతని మనసు నొచ్చుకుని మరోసారి మనయింటికి రాడు... తెలిసిందా."

"అవును వసంతా అతను పుట్టి పెరిగింది అంతా అమెరికాలోనే. అతని నేచర్ ఏమిటో మనకి తెలీదు. ఓవర్ సెన్సిటివ్ అయితే కష్టం. అందుచేత సరదాగా గడుపుకాని మరీ నాటీగా బిహేవ్ చేసి అతని ఫీలింగ్స్‌ని హర్ట్ చేయకు."

"అలాగే నాన్నగారూ... ఆ విషయం నాకు తెలీదా?"

"నీ సంగతి బాగా తెలుసు కాబట్టే అమ్మా నేమూ ఇంతగా చెప్తున్నాం."

"ఓకే బాబా.. ఓకే."

* * *

ఉగాదినాడు పండుగ సంరంభం ఎప్పుడూ ఉంటుంది. కాని ఈ ఉగాది సంబరం రాజారావు ఇంట్లో మరీ ఎక్కువగా, ప్రత్యేకంగా ఉంది. రామారావుకీ, జానకికీ ఉగాది కొత్తేమీకాదు కాని వాసుకు మాత్రం అంతా వింతగా ఉంది. అసలు ఇండియానే విచిత్రంగా ఉంది. అందులో ఆంధ్రదేశం మరీనూ... ఆలిస్ ఇన్ వండర్‌లాండ్‌లాగా, అంతా ఏదో ఫాంటసీలో ఉన్నట్టుగా ఉంది. ఇండియాలో స్త్రీల కట్టూ బొట్టూ అతనికి తెలిసినవేకాని ఇంతమంది స్త్రీలు రకరకాల చీరల్లో ముస్తాబై రంగురంగుల సీతాకోక చిలుకల్లాగా తిరుగుతూ కనిపిస్తుంటే అంతా వింతగా ఉంది.

అత్తయ్య ఇంట్లో ప్రతీదీ విచిత్రంగానే అనిపించింది వాసుకి. వాక్యూం క్లీనర్స్‌తో ఇల్లు శుభ్రం చేసుకోవడం అతను ఎరుగునుకాని కొబ్బరి చీపుళ్ళతో గోడలూ, కప్పులూ దులిపి, కొండ చీపురుతో నేల తుడవడం అతనికి చెప్పలేనంత ఆశ్చర్యాన్ని కల్గించింది.

"ఇదేమిటి వసంతా?" అని అడిగాడు ఆ చీపుళ్ళను చూపిస్తూ.

వసంతకి నవ్వు ఆగలేదు. కష్టంమీద నవ్వు ఆపుకుంటూ "దే ఆర్ బ్రూమ్స్. తెలుగులో చీపురుకట్టలు అంటాం" అంది.

"బ్రూంసా... అంటే?"

"నీ వాక్యూం క్లీనర్స్ మెషీన్ ఆపరేటెడ్. ఇవి మాన్ ఆపరేటెడ్. పైగా నాచురల్. ఈ కొబ్బరి చీపుళ్ళు కోకోనట్ లీవ్స్ నుంచి వస్తాయి. ఈ రెండోదాన్ని కొండచీపురు అంటాం. దీసీజ్ ఎ వెరైటీ ఆఫ్ గ్రాస్" అని విడమర్చి చెప్పింది వసంత.

"ఓ... ఐసీ..." అన్నాడు వాసు ఆశ్చర్యంగా.

"బావా... నువ్వు కంప్యూటర్స్ చదువుతున్నావుకదా... కంప్యూటర్ ఆపరేటెడ్ ఇండియన్ మోడల్ క్లీనర్స్‌ని నువ్వు కనిపెట్టరాదూ?" అంటూ కిలకిలా నవ్వింది వసంత.

రాజారావు వచ్చి గుమ్మానికి మామిడి మండలు కట్టడం మొదలు పెట్టాడు.

"అంకుల్... ఇవి ఏమి లీవ్స్?" అని అడిగాడు వాసు. అతను మామిడిచెట్టును అంతకుముందు ఎప్పుడూ చూసిందిలేదు.

"నాకు చాలాపనుంది. ఆ విషయాలన్నీ వసం

## దుస్తులు ఎలా ఉతకాలి?

* రంగు దుస్తులతోపాటు తెల్లదుస్తులు కలిపి ఎప్పుడూ ఉతకరాదు.

* ఏదయినా బట్టలు చిరిగితే దానిని ముందు కుట్టి ఆ తర్వాతే వాష్ చేయాలి.

* బట్టలు ఉతకటానికి ఉపయోగించాక మిగిలిన నీరును పారబోయరాదు. వాటితో గచ్చు తలుపులు, కిటికీలు, ప్లాస్టిక్ చాపలు, రబ్బరు బూట్లు, చెప్పులు శుభ్రం చేసుకోవచ్చును. ఈ నీరు 'గులాబీ' మొక్కలకు ఎంతో మంచిది.

— శ్రీలేఖ

తని అడగరా... అది అసలే బాటనీ స్టూడెంట్. ఆ విషయాలన్నీ వివరంగా చెప్తుంది." అని లోపలకి వెళ్ళిపోయాడు రాజారావు.

"నీకు మాంగోఫ్రూట్ తెలుసుగా... ఇవి ఆ చెట్టు ఆకులు. వెస్ట్‌లో ఆలివ్‌చెట్టు కొమ్మల్ని పయస్‌గా చూసినట్లే ఇక్కడ మామిడి ఆకుల్ని ఆస్పిషస్‌గా చూస్తారు."

"ఓ.... ఐసీ...'

"నౌ... యూసీ..." అంటూ ఇంటిముందు రంగురంగుల అందమైన ముగ్గుని పెట్టడం మొదలుపెట్టింది వసంత.

చకచకా గీతల్నిగీస్తూ వాటిమధ్య రంగురంగుల పొడులను జల్లుతుంటే వాసు ఆశ్చర్యానికి అంతులేకుండా పోయింది.

"ఫెంటాస్టిక్... యూఆర్ఎ గ్రేట్ ఆర్టిస్ట్. వాట్ఎ స్విఫ్ట్‌హాండ్!" అన్నాడు.

"ఈ ముగ్గు పెట్టడం చూసి నేను గ్రేట్ ఆర్టిస్ట్ వని నువ్వు అంటుంటే ఇండియాలో ముఖ్యంగా విలేజెస్‌లో ఆడవాళ్ళందరూ గొప్ప ఆర్టిస్టులే" అంది వసంత నవ్వుతూ.

"రియల్లీ... వాట్ ఎ సర్‌ప్రైజ్" అన్నాడు వాసు.

"వసంతా... నువ్వూ బావా లోపలకివచ్చి వేప పచ్చడి తినండి" అంది శ్రీలక్ష్మి.

"రా బావా... అమ్మ నీకేదో పిండివంట పెట్ట మంటోంది" అంది వసంత.

"యూమీన్ పడింగ్... గుడ్... లెటజ్ ఎంజాయ్ ఇట్" అంటూ తనూ వసంత వెన కాలే ఇంట్లోకి వెళ్ళాడు వాసు.


శ్రీలక్ష్మి చిన్న చిన్న గ్లాసులలో కొద్ది కొద్ది వేప పచ్చడిని వేసి తెచ్చి ఇద్దరికీ ఇచ్చింది. అత్తయ్య ఇంత తక్కువ ఇచ్చిందేమిటా అనుకుంటూ కొంచెం రుచిచూశాడు వాసు.

అతని ముఖకవళికలను చూసి వస్తున్న నవ్వును ఆపుకుంటూ "హౌ ఈజ్ ది డ్రింక్ బావా?" అని అడిగింది.

"వాట్ బాడ్...ఇటీజ్ ఎ బిట్ బిటర్‌కొంచెం పుల్లగా, తియ్యగా, కారంగా అంతా కాక్‌టైల్‌గా ఉంది" అన్నాడు.

"ఇదీ ఒకరకం కాక్‌టెయిలే. దీనిని ఉగాది పచ్చడి అంటారు. దీనిలో మెయిన్ ఇంగ్రీడియెంట్ వేపపువ్వు. అంటే నీంఫ్లవర్స్. అది యాంటీ బయాటిక్. ఈ సీజన్లో కంటేజియస్ డిసీజస్ వస్తాయి. వాటిని ప్రివెంట్ చేయడానికి ఇలా జూస్‌గా చేసి ఇస్తారు. జాగరీ, టామరిండ్ కూడా ముఖ్యమైన ఇంగ్రీడియెంట్స్."

"ఫెంటాస్టిక్. వాట్‌డుయుమీన్ బై జాగరీ




అండ్ టామరిండ్?" అన్నాడు. వాటిని అతను ఎప్పుడూ చూడలేదు.

వసంత ఒక బెల్లం ముక్క తెచ్చి చూపిస్తూ "ఇది కూడా సుగర్ లాగే కేన్‌జూస్ నుంచి వస్తుంది. తెలుగులో బెల్లం అంటాం. ఇదుగో... ఈ జాగరీ పీస్ తినిచూడు" అంటూ చేతికి ఇచ్చింది.

"ఊ... రియల్లీ నైస్... దిసీజ్ సార్ట్ ఆఫ్ చాకొలేట్" అన్నాడు వాసు.

"ఇది టామరిండ్... తెలుగులో చింతపండు అంటాం. ఇది టామరిండ్ ట్రీ నుంచి వస్తుంది. దీనిని మేము కుకింగ్‌లో ఎక్కువగా వాడుతాం" అంటూ చింతపండు చూపెట్టింది.

ఎగ్జిబిషన్‌కి మొదటిసారి వెళ్ళినట్టుగాఉంది వాసుకి.

భోజనాల దగ్గర చారు అద్భుతమైన రుచిగా అనిపించింది వాసుకి.

"వాటీజ్ దిస్ డ్రింక్?" అని అడిగాడు.

"యాక్వా టామరిండికా" అంది వసంత నవ్వుతూ

అర్థంకావట్టు ముఖం పెట్టాడు వాసు. అది చూసి "టామరిండ్ జూస్, రెడ్‌గ్రాం ఎక్స్‌ట్రాక్ట్, సాల్ట్, పెప్పర వేసి దీనిని తయారు చేస్తారు. తెలుగులో చారు అంటాం" అంది వసంత.

"వెరీ టేస్టీ... ఆంటీ... ఇంకొంచెం వెయ్యి' అన్నాడు వాసు.

మధ్యాహ్నం మూడు గంటలకి శ్రీలక్ష్మి "వసంతా... ఎండబాగా ఉంది. బావకి కొంచెం తరువాణి ఇయ్యి" అంది.

గ్లాసులో ఉప్పు కొద్దిగా మజ్జిగ కలిపిన పల్చని తరవాణి తెచ్చి వాసుకి ఇచ్చింది వసంత.

"ఏమిటిది? లిక్కర్‌లా ఉందే మైల్డ్‌కిక్ కూడా ఇస్తోంది" అన్నాడు వాసు త్రాగుతూ.

"ఆ... ఆ... లిక్కర్ లాంటిదే. కుక్కుడ్ రైస్‌లో ఎక్స్‌ట్రా నీటిని వేరే తీస్తాం. దానిని గంజి అంటాం. దానిని మట్టికుండలో ఫెర్మెంట్ చేస్తే మైల్డ్ లిక్కర్ వస్తుంది.దీనిని తరువాణి అంటాం. దీనిలో ఉప్పు మజ్జిగ వేసి త్రాగితే ఎండాకాలంలో మంచి రిలీఫ్ ఇస్తుంది. ఈ తరువాణి గోదావరి డిస్ట్రిక్ట్‌లో చాలా పాపులర్" అంది వసంత.

ఒక్క రోజులోనే ఇన్ని కొత్త కొత్తవి చూసేసరికి అంతా ఫాసినేటింగ్‌గా అనిపించింది వాసుకి. ఇండియాలోనే ఉంటే ఎంత బాగుండును అనుకున్నాడు.

ఆ రాత్రి రాజారావు, రామారావు మాట్లాడుకుంటున్నారు. మాటల్లో రాజారావు అన్నాడు. "వాసుని మా కాలేజిలో హైయ్యర్ స్టడీస్‌కి ఎందుకు చేర్పించకూడదు. ఎన్.ఆర్.ఐ.గా మేనేజిమెంట్ కోటాలో సీటు.నేను ఇప్పిస్తాను" అన్నాడు.

"నిజంగానా అంకుల్... ఐయామ్ ఫాసినేటెడ్ విత్ ఇండియా. నేను ఇక్కడే చదువుకుంటాను" అన్నాడు వాసు.

"నిజంగా..." అన్నారు రాజారావు, రామారావు ఒకేసారి.

"ఈరోజు ఏప్రిల్ ఫస్టు. బావ మనల్ని ఫూల్ చేస్తున్నాడు" అంది వసంత.

"లేదు. నేను నిజంగావే చెప్తున్నాను. దిసీజ్ మై డెసిషన్" అన్నాడు వాసు. ■

## వెండి సామాన్ల జాగ్రత్తలు

* మనం వాడే పలు రకములైన వసంద్రైన వస్తువను వెండి గిన్నెలో వుంచకండి.
* పులుపు పెరుగుని కూడా వుంచకండి.
* వెండి సామాన్లు ఇనుప బీరువాలో పెట్టకండి.
* ఒకవేళ అలా పెట్టదల్చుకుంటే మెత్తని, పలుచని గుడ్డలో చుట్టి వదిలంచేయాలి.
* మనం ఆమదినం చదివే న్యూస్‌పేపర్‌లో చుట్టి బీరువాలో పెట్టకండి.
* ఉప్పు మరియు బ్లీచింగ్ పౌడర్‌తో తోమకండి.
* టూత్‌పౌడర్, టూత్ పేస్ట్ మరియు ముగ్గులతో తోమండి. — 'శ్రీలేఖ'